quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 227 | గురువారం, మే 09 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# కాంగ్రెస్ ది తలా తోక లేని పాలన

- కాళేశ్వరం నీళ్ళతో నర్సాపూర్ బంగారు తునక అయింది
- మల్లన్నసాగర్ నీళ్లు రావాలంటే వెంకట్రామిరెడ్డి గెలవాలి
- మదన్ రెడ్డి కి మీరే బుద్ది చెప్పాలి
- మోదీ ఎజెండా లో పేదలు కన్పించరు
- తెలంగాణ ఆత్మగౌరవం నిలవాలంటే బీఆర్ఎస్ గెలవాలి
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- నర్సాపూర్ లో కేసీఆర్ రోడ్ షో
- భారీగా హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు





**హైదరాబాద్, క్విక్ టుడే**

కాంగ్రెస్ ది తలా తోక లేని పాలన అని, రైతులకు పంట బోనస్ ఇస్తామని అన్నదాతలను మోసం చేసిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నర్సాపూర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అరచేతిలో వైకుంఠం చూపించి, మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామిలీచ్చి ఒక్క ఉచిత బస్సు తప్ప ఏది అమలు చేయలేదన్నారు. నేటికి రైతుబంధు రాలేదన్నారు. రైతులను, యువకులను, విద్యార్థులు, అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందన్నారు. కోమటిబండ నుంచి నర్సాపూర్‌కు ప్రత్యేక లైన్ వేయించినట్టు చెప్పారు. మల్లన్నసాగర్ నుంచి నర్సాపూర్ కు ఒక్కసారి నీళ్లు రావడం మొదలైతే, నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 25 కోట్లు ఇచ్చిన.. వాటిని కూడా వాపస్ తీసుకెళు న్నారని తెలిపారు. కొల్చారం మండలంలో మల్లినాథ సూరి పేరు మీద యూనివర్సిటీని పెదదామని అనుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసేలా లేదని వ్యాఖ్యానించారు. మదన్ రెడ్డి కాంగ్రెస్ లో ఎందుకు చేరారో చెప్పాలన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చి రైతుబంధు ఇచ్చుకున్నామన్నారు. మన మంతా యుద్ధం చేస్తే తప్ప కాంగ్రెస్ ఒక్క హామీ నెరవేర్చే పరిస్థితి కనిపిస్తలేదన్నారు. మోడీకి పేదలు కన్పించరని, 150 నినాదాలు ఇచ్చిన మోడీ ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కువ మెజారిటీ తో వెంకట్రామిరెడ్డి ని గెలిపించాలని కోరారు.



## పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్దాలు ఆడారు

**- ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

**ఆర్మూర్,మే8క్విక్ టుడే :** పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్.. ఆర్మూర్ రైతులు అదే బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. 2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో ముందుం చుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి...చెప్పిన అబద్దాన్నే మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటా మని చెప్పారు.



## అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

నాగర్ కర్నూల్ ప్రచారంలో కెటిఆర్

**నాగర్‌కర్నూల్,మే8క్విక్ టుడే :** కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపో యారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని.. మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అం టే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని.. రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు. స్కూటీలు లేవు గాని...కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు.

## 11న ముగియనున్న ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్,క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. తిరిగి మంగళవారం ఉదయం మద్యం షాపులు తెరుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇకపోతే ఎన్నికల ప్రచారం 11న సాయంత్రి ముగియనుంది. ఈ క్రమంలో మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. దీంతో మద్యం ప్రియులు ముందుగానే అలర్ట్ అవుతు న్నారు. మరోవైపు వేసవికాలంలో బీర్ల కొరత ఏర్పడింది. చాలినన్ని బీర్లు దొరక్క మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. ఎండలు పెరగడం, ఐపీఎల్, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీర్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగిన సప్లై లేకపోవడంతో చాలా చోట్ల వైన్ షాపులలో నో స్టాక్? బోర్డులు పెడుతున్నారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యంప్రియులు కోరుతున్నారు. అయితే ఇదే అదనుగా చేసుకుని కొందరు కొన్ని చోట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోతున్నారు.

## ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు కాంగ్రెస్ కుట్ర

- అయోధ్యలో రామాలయ తీర్పును సమీక్షిస్తే ఊరుకుందామా?
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు
- డబుల్ ఆర్ టాక్స్‌కు చరమగీతం పాడుదామని పిలుపు



**వేములవాడ క్విక్ టుడే :** ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచా రం చేపట్టా రు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచా రు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోం దని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందు కు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వ డానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మా ణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామా లయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది మి నకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది మీ కు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబా నీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

**మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,క్విక్ టుడే :** వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్÷-క్లబ్లోట నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు.



## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే8క్విక్ టుడే :** సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు.



## వేములవాడ రాజన్న సేవలో మోడీ

**ప్రత్యేక పూజల నిర్వహణ.... కోడె మొక్కు తీర్చుకున్న ప్రధాని**

**వేములవాడ మే8క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చారు. వేములవాడ, వరంగల్ లలో నిర్వహించే బహిరంగ సభలలో ప్రసంగించారు. బుధవారం ఉదయమే హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన రాజ్‌భవన్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని కోడెమొక్కులు తీర్చుకున్నారు. ప్రధాని మోడీ ఆలయ విశేషాలు అడిగి తెలుసు కున్నారు. ప్రధాని మోడీకి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోని మహానందికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.గోమాతకు కూడా పూజలు నిర్వహించినంతరం ఆలయంలో ప్రదక్షిణ చేస్తూ రాజరాజేశ్వర స్వామి గర్భాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు మోదీకి తిలకధారణ చేసి స్వామివారికి పుష్పార్చనలు నిర్వహించారు.

## 7వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న

# బీఆర్ఎస్ నాయకులు

కార్పొరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం







**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లో అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన, కార్పొరేటర్ చంద్రకళ చంద్రారెడ్డి, డివిజన్ ఇంచార్జ్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో, భారీ చేరికలు కొనసాగాయి. టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి సమక్షంలో భారీగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఈరోజు భారీగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరారని స్థానికంగా ఉన్న సమస్యల గురించి మాట్లాడి, పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గారిని గెలిపించినట్లయితే త్వరగా పీర్జాదిగూడ లో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్డీపీ, రోడ్లు, ఉప్పల్ కారిడార్ సమస్యలు అన్ని తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగాల కోసమే ఎమ్మెల్సీగా పోటీ

### గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్

**నల్లగొండజిల్లా ప్రతినిధి. మే 8. (క్విక్ టుడే ) :**

రాష్ట్రంలో ఉచిత నాణ్యమైన విద్యను అందరికీ అందించడంతోపాటు విద్య తర్వాత ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్తో తాను నల్లగొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా స్వతంత్రంగా బరిలో నిలుస్తున్నట్లు అశోక అకాడమీ డైరెక్టర్ సీనియర్ జర్నలిస్టు పాలకూరి అశోక్ కుమార్ తెలిపారు.. ఆయన బుధవారం నల్లగొండలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. యుపిసి యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ పనిచేసి ఉద్యోగాల నియామకాల విషయంలో పటిష్టంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కి సూచించారు. గ్రూప్ 2 పోస్టులు 2000 నుంచి 3000 పెంచి నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలని అది కూడా ప్రతి జూలై లో చాప్ క్యాలెండర్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.. నేడు డిగ్రీలు బీటెక్లు ఎంటెక్లు చేసినటువంటి విద్యార్థులు సైతం ఉద్యోగాలు లేక స్విగ్గిలు జోమాటాల్లో పనిచేయాల్సినటువంటి దౌర్భాగ్య పరిస్థితి



తెలంగాణలో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.... . జీవో నెంబర్ 46 ద్వారా ఎంతోమంది అన్యాయం అయ్యారని వారికి న్యాయం చేసే వరకు పోరాటం సాగిస్తానని తెలియజేశారు... గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేసి ఆ పత్రాలు ఇచ్చి తామే ఇచ్చామని గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికి సరికాదన్నారు.. డిగ్రీ తర్వాత పేద విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలకు ఫీజులు కట్టలేక అనేకమంది ఉద్యోగాలకు దూరం అవుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకునే తాను ఒక్క రూపాయికి గ్రూప్ 2 మెటీరియల్ అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు... వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయకపోతే త్వరలో 30 లక్షల మంది నిరుద్యోగులతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**సన్న రకం ధాన్యం ఎక్కువ ధరకు కొనేవిధంగా చర్యలు చేపట్టాం**
**రాష్ట్రవ్యాప్తంగా తడిసిన ధాన్యం మద్దతు ధరకు కొంటాం**
**రైతు బంధు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది**
**రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ**
**శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 8. (క్విక్ టుడే) :** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న రకం ధాన్యం ఎక్కువ ధరకు కొనే విధంగా చర్యలు చేపట్టాం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తడిసిన ధాన్యం మద్దతు ధరకు కొంటాం అన్నారు. రైతు బందు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. బిఆరెస్, బీజేపీ ఓటమి భయంతో రైతు బంధు ఆపించారు. రెండు లక్షలు రుణమాపి ఆగస్టు 15లోపు చేస్తాం అన్నారు. మూడు రోజులు ప్రచార సమయం ఉంది .. కార్యకర్తలు కష్ట పడి పనిచేయాలని కోరారు. నల్గొండ నియోజక వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వస్తుంది అన్నారు. జూన్ 5 నుండి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ పాలన లో పోలీసు కేసులు, ఆరాష్ మెంట్లు ఉండవు అన్నారు. పంచాయితీ రాజ్



సమన్వయంతో 450 కోట్లతో నియోజక వర్గ అభివృద్ధి జరుగుతుంది అన్నారు. నల్లగొండ నడిబొడ్డున సకల హంగులతో హైదరాబాద్ శిల్పకాల వేదిక మాదిరి నిలగిరి నిలయం నిర్మిస్తాను అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ కు సమీపంలో 50 ఎకరాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కడుతాం అన్నారు. మీడియా కొరకు ప్రత్యేకంగా ప్లాట్ లు, డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తాం అన్నారు. డిసెంబర్ వరకు అన్ని చెరువులు నింపేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉంది అన్నారు. పెండింగ్ లో ఉన్నా మూసి, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం అన్నారు. ముస్లిం మైనార్టీ లకోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తాము అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ని అమెరికా లోని పెద్ద పెద్ద కంపెనీ లతో అనుసంధానం చేసి జిల్లా ప్రజలకి ఉద్యోగ కల్పన చేస్తాం అన్నారు. స్కిల్ డవెలప్ కోసం 20 కోట్లు కేటాయించినం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓపిక ఉంటే పోటీ చేస్తా.. లేదంటే మా నాయకులు పోటీలో ఉంటారు అన్నారు. ప్రతీక్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు అందిస్తాం అన్నారు. మల్లికార్జున్ ఖర్గే పర్యటన నకిరేకల్ లో ఉండే అవకాశం ఉంది అన్నారు. మోదీ ని ఒకటే అడుగుతున్న. 2013 లో మోదీ చెప్పిన మాటలు ఒక్కటికూడా అమలు చేయలేదని విమర్శించారు. జనధన్ ఖాతాల్లో 15 లక్షలు, రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తా అన్నారు ఇవ్వలేదు అన్నారు.జి ఎస్ టి పేరుతో దోచుకున్నారు అని విమర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ అంటే బంద్ అయిన రాష్ట్ర సమితి పార్టీ అని నిర్వచించారు. కెసిఆర్ గురించి వారి కుటుంబం గురించి తక్కువ మాట్లాడితే మంచిది అని విలేకరుల ఉద్దేశించి అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ పై కేసు నమోదు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 8. (క్విక్ టుడే)** : కాంగ్రెస్ లీడర్ అద్దంకి దయాకర్ ఓ సభ లో శ్రీ రాముడు సీతమ్మతల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బుధవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ టూ టౌన్ లో కేసు నమోదు చేయాలని పిటీషన్ సమర్పించారు. పిటిషన్ సమర్పించిన వారిలో నల్లగొండ బార్ అసోసియన్ న్యాయవాదులు కట్ట సూర్యాసంపత్, ఏ. వసంతరావు, జె. రాఘవ, చొక్కళ్ళ నాగరాజు, ఎన్. హరిరామ్, వి. వెంకటయ్య, జె. శ్రీనివాస్, కె. రామ్ ప్రసాద్, జి. కిశోర్ కుమార్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ కదలికలపై నిఘా

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 8. (క్విక్ టుడే ) :** పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పి చందన దీప్తి తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందని,ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 693 మంది గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు,రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు జిల్లాలో 1677 పోలింగ్ కేంద్రాలకుగాను గతంలో జరిగిన ఎన్నికల్లో అల్లర్లు, గొడవల ఆధారంగా 313 సమస్యాత్మకం పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి,ఈ సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాల పై దృష్టి సారిస్తూ ఎన్నికల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కేంద్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లను సందర్శిస్తూ ప్రజల్లో భరోసా కలిగించే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు చైతన్యం కల్పిస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## మహిళా బిల్లు ఆమోదించిన ఘనత నరేంద్ర మోడీదే

- బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి.ఎం.భాగ్యలక్ష్మీ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 8. (క్విక్ టుడే)**: దశాబ్దా కాలముగా నరేంద్ర మోడీ భారతదేశానికి వన్నె తెచ్చినారని, భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరూ భూరా నరసయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్





ఓబీసీ మహిళా మోర్చా ఇంచార్జ్, ఎం భాగ్యలక్ష్మి కొనియాడారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఓబిసి సమాజానికి గ్లోబైలేజేషన్ నేతగా అందరి సారికారతకు కృషి చేసినారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ఘనత నరేంద్రమోడీ దే నని అన్నారు. డా.భూర నర్సన్న ఉద్యమనేత గతం ప్రతి పాక్షములో ఉండి భువనగిరి అనేక రకమైన డెవలప్ మెంట్ చేసినారని అన్నారు.నిమ్స్.పాస్ పోర్టు కేంద్రం భువనగిరి పార్లమెంటు కు అభివృద్ధి కి పని చేసినా రాని గుర్తు చేసి న్నారు.ముద్రరుణాలు 10.000 నుండి 10.00.000 లక్ష రూపాయల రుణాలను ఇచ్చిన ఘనత మోడీ అన్నారు. మునుగోడు ప్రజలందరూ బూర నర్సయ్య ను గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య.మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు ముచ్చపోతుల స్రవంతి.గోపగోని సంధ్యా రాణి.తిరుందాసు నర్మద.పందుల మాదమ్మ.పందుల భాగమ్మ.పాల్గొన్న నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్. బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు.బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్. సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ్మా.పందుల నర్సింహ్మా.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగుదాల లింగస్వామి గౌడ్.మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్.ఏర్పుల క్రాంతి కుమార్.కర్నాటి లింగయ్య.బొల్లగిరి కృష్ణ.దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య.యువమోర్చా మండల అధ్యక్షులు కారింగ్ సాయి.ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బొక్కని లింగస్వామి.156బూత్అధ్యక్షులు. పందుల నరేష్ 159బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 8.( క్విక్ టుడే) :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని మద్యం డబ్బు అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం మర్రిగూడ మండలం, కొండూరు వట్టిపల్లి, బట్లపల్లి , మర్రిగూడ కేంద్రాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎర్రజెండా ఏనాటికైనా పేదలకు అండ అని ఎర్రజెండా నీడనే పేదల హక్కులు కాపాడబడతాయని, నిరుపేదలు తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతకాలంటే సిపిఎం గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ డబ్బులు మద్యం ఎరచూపి ఓటర్లను ప్రలోభ పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని, నేటికీ ప్రధాన పార్టీలు ప్రజల దగ్గర ఓటు అభ్యర్థించలేదని కేవలం అక్రమాలకు పాల్పడి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఇది ప్రజలు గమనించాలని అలాంటి వారికి సరైన బుద్ధి చెప్పాలని తెలియజేశారు. అధికారం కోసం పార్టీలు మారే నాయకులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. కేవలం ధన దాహంతోనే రాజకీయాల్లోకి పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లు వచ్చి చేరుతున్నారని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఈ పార్టీలకు పుట్టగతులు లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు మండల నాయకులు కొట్టం యాదయ్య, ఉపనూతాల వెంకటయ్య, వసంత, భిక్షపమ్మ, వెంకటయ్య నరసింహ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుందూరు రఘువీరారెడ్డికి కేజీకెఎస్ సంపూర్ణ మద్దతు

కొండా వెంకన్న కేజికెఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వెల్లడి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 8. (క్విక్ టుడే ) :** నల్గొండ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని కేజీ కేఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్నతెలిపారు. బుధవారం నల్లగొండ మండలంలో ముషం పెల్లి వెలుగు పెల్లి అన్న రెడ్డి గూడెం రసూల్ పూర్ జీకే అన్నారంగ్రామంలో ప్రచారంలో పాల్గొని %ఖ+ఖూ% కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండా వెంకన్న మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో బూటకపు వాగ్దానాలు చేసి ప్రజలపై మోయరాన్ని భారాలు మోపిందని దళితులు గిరిజనులు ఆదివాసీల పైన ఉక్కు పాదం మోపిందని దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అత్యాచారాలు జరిపిన వారికి దండలేసే సంస్కృతి కాషాయం ఒకలకే చెల్లిందని అన్నారు అవకాశవాద పార్టీలైన బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి చెయ్యి గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కె జి కె ఎస్ కోరుతుందని తెలిపారు రాష్ట్రంలో సామాజిక అంశాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని కళ్ళు గీత కార్మికుల పక్షాన నికరమైన పోరాటాలు నిర్వహించే సామాజిక అంశాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతుగా ఉండి మద్దతు తెలిపిందని తెలియజేశారు రాష్ట్రంలో అంటరానితనము కుల నిర్మూలన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఈ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని తొలగించే కుట్రల నుండి తిప్పికొట్టాలని అంటే కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు అనివార్యమని అన్నారు ఉపాధి కూలీలకు మాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పేదలకు మేలు చేసిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడు నాగార్జున జిల్లా సహాయ కార్యదర్శి కెవిపిఎస్ సహాయ కార్యదర్శి గరవీందర్ కుమార్ రైతు సంఘం జిల్లా నాయకులు దొండ కృష్ణారెడ్డి డివైఎఫ్ఐ నల్గొండ మండల కార్యదర్శి యాదగిరి మానపాటి ఎల్లయ్య రాములు నగర కంటి లచ్చయ్య అప్పల రవి అనంతుల శంకరయ్య శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు



**చెన్నూర్,మే 08.క్విక్ టుడే న్యూస్ :** యువత భవిష్యత్తు బాగుండాలంటే దేశంలో మళ్లీ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ఉండాలని, ఇందుకోసం మన భాద్యతగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గొమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పేర్కొన్నారు. బుధవారం రోజున చెన్నూరు మండలంలోని అస్నాద్ గ్రామంలో బీజేపీ మండలాద్యక్షుడు మోర్ల శంకర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశంలో ఆయన ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకన్న మాట్లాడుతూ రక్షణ రంగంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని శత్రుదేశాలు భారత్ ను చూస్తే వణికిపోతున్నాయని, ప్రధాని మోడీ గారి నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రపంచ దేశాలకు మనదేశ%శీ% ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సంబందించిన కార్యకర్తలు 20 మంది బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ ,అక్కల రమేష్, చేరిక కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య చెన్నూరు టౌన్ అధ్యక్షులు జాడి తిరుపతి సీనియర్ నాయకులు ఆలంబాపు, వెంకట్ నర్సన్న, కొఠారి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు బుర్ర రాజశేఖర్, దుర్గం రాజాబాపు, బిజెపి నాయకులు, మరియు జనసేన పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కోటపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ డోబ్బాల సంపత్ కి యాక్సిడెంట్

**చెన్నూర్, మే 08. క్విక్ టుడే న్యూస్ :**
చెన్నూర్ మండలంలోని చింతలపల్లి గ్రామ సమీపంలో ఎడ్ల బండిని ద్విచక్ర వాహనం ఢీ కొనగా ద్విచక్ర వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వాహనం దగ్ధం అయింది ఈ ప్రమాదంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన డొబ్బల సంపత్ కి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.

## బీజేపీ అభ్యర్థికి మద్దతిచ్చిన మరో ఎంపీ అభ్యర్థి దుర్గం సంతోష్ నేత




**చెన్నూర్, మే 08. క్విక్ టుడే న్యూస్ :** బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ గోమసే గారికి సంపూర్ణ మద్దుతు తెలిపిన ఎంపీ అభ్యర్థి నేతకాని మహర్ సంక్షేమ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి డీఎస్ నేత గారు మరియు నేతకాని యువత పెద్దపల్లి పార్లమెంట్ లో కుటుంబ పాలనకు చమర గీతం పాడి స్థానికేతరులను ప్రాంతం దాటే వరకు తరిమి కొడుదాం. స్థానిక అభ్యర్థి శ్రీనివాస్ గోమసే గారిని గెలిపిద్దాం అని పిలుపునిచ్చిన దుర్గం సంతోష్ (డీఎస్ నేత) ఈ కార్యక్రమం లో యువరాజ్, గోపాల్ మరియు తదితరులు పాలుగోన్నారు.

## వర్షానికి తడిసిన వడ్ల కల్లాలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**చెన్నూర్, మే 08. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమనన్న గారి అదేశాల మేరకు ఈ రోజు కిష్టంపేట్ లో నిన్న కురిసినటువంటి బారి వర్షాలకు బారిగా వడ్లు తడిసి నష్టపోయిన రైతులను వడ్ల కల్లాలను పరిశీలించిన చెన్నూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లెల దామోదర్ రెడ్డి ఎంపీపీ మంత్రి బాపు జడ్పీటీసీ మోతె తిరుపతి ఎక్స జడ్పీటీసీ కర్ణాసాగర్ రావు కిష్టంపేట్ ఎంపీటీసీ పద్మ కృష్ణారెడ్డి ఎంపీటీసీ 2 నగవాత్ శ్రీను మాజీ సర్పంచ్ బుర్ర రాకేష్ గౌడ్ మరియు మాజీ వర్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.నష్టపోయిన రైతుల పక్షాన చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని సైతం కొనేవరకు ఊరుకోం అని రైతుల పక్షాన మాట్లాడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

అదనపు కలెక్టర్ మోతిలాల్



**చెన్నూర్, మే 08. క్విక్ టుడే న్యూస్ :** రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కును తప్పక వినియోగించుకొని తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కోటపల్లి మండలంలోని రాజారం గ్రామస్తులు సూచించారు. గత కొద్ది రోజుల క్రితం రాజారం గ్రామస్తులు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించగా, బుధవారం రోజున అధికార యంత్రాంగం వెళ్లి, గ్రామస్తులకు ఓటు యొక్క ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించారు. గ్రామ సమస్యల పరిస్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటికైనా తమ పంతం మాని ఎన్నికల్లో భాగం కావాలని ఆయన కోరగా, గ్రామస్తులు సానుకూలంగా స్పందించి ఎన్నికల బహిష్కరణ తీర్మానాన్ని విరమించుకున్నారు.

## భారీ మెజారిటీతో మాలోత్ కవితను గెలిపించండి

బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



**పినపాక మే 8 క్విక్ టుడే న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ %ఉ%పినపాక మాజీ శాసనసభ్యులు %ఉ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా బూర్గంపాడు మొరంపల్లి బంజర ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఉపాధి హామీ కూలీలతో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం కావడంతో ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె తెలిపారు. ప్రచారంలో మొరంపల్లి బంజర బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కైపు ఖగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల పెద్ద వీర్రాజు, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, మాజీ వార్డ్ నెంబర్ లు కామిరెడ్డి పద్మ,మేడం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాలోత్ కవిత కారు గుర్తుకే ఓటేయండి

విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న టి బి జి కె యస్ నాయకులు నాగేల్లి వెంకట్



**పినపాక, మే 8. క్విక్ టుడే న్యూస్ :** రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే పాలన కొనసాగించిందని వారి పాలనలో సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఏలాంటి లబ్ది చేకూరిందో కెసీఆర్ పాలన లో సింగరేణి కార్మికులకు ఏలాంటి ప్రయోజనాలు అందినాయో ప్రతి కార్మిక కుటుంబ సభ్యులు బేరీజు వేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి వెంకట్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థినీ మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ బొంబాయి కాలనీ ఏరియాలో మణుగూరు ఏరియా టి బి జి కె యస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి క్వార్టర్ కి వెళ్లి కార్మిక కుటుంబ సభ్యులను స్వయంగా కలసి కర పత్రం అందించి రెండో నెంబర్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రామచారి, బంగారి పవన్ కుమార్, పద్దం. శ్రీనివాస్, గుగులోతు రమేష్, ఏర్రపు వినయ్ కుమార్, మచ్చ రేవంత్, నాగేశ్వర రావు, శ్రీహరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపశమనం..రైతులకు శాపం !

తీక్షణమైన ఎండలతో అల్లాడిపోయిన జనాలకు ఉపశమనం కలిగింది. భానుడి ఉగ్రరూపంతో డస్సిన ప్రాణాలకు సత్తువ వచ్చింది. పోయినా ప్రాణాలు వచ్చాయన్న సంతోషం కలిగింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆరుగాలం కష్టడే రైతన్నలు మాత్రం కుప్పకూలిపోయారు. అక్కడక్కడా పంటలు కోసి అమ్మకానికి సిద్దంగా పెట్టుకున్న పంటలన్నీ వర్షార్ణం అయ్యాయి. వీరికి ఎండలను మించిన బాధ ఇప్పుడు చుట్టుకుంది. అకాల వర్షాలు ఉంటాయని గత వారం రోజుల ముందే హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది. ఒకరోజు ముందు కూడా హెచ్చరించింది. అయినా ధాన్యం కాపాడడంలో చర్చు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారు. ప్రధానంగా మార్కెట్ యార్డులకు తీసుకుని వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, రైతులకు డబ్బులు చెల్లంచడంలో అధికారులు విఫలమయ్యారు. ఇది మార్కెటింగ్ అధికారుల వైఫల్యంగా చూడాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది కనిపించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం పిడుగుల వాన కురిసింది. భారీ వర్షానికి, ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అరటి, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది. పిడుగుపాట్లకు ఐదుగురు, వేర్వేరు ఘటనల్లో మరో ఇద్దరు మొత్తం ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలో రైతులు చెమటోడ్చి తెచ్చిన ధాన్య వర్షార్పణం అయ్యింది. ఇలాంటి వారిని గుర్తించి వెంటనే సాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇకపోతే పంట కోతకు వచ్చిన దశలో కొట్టుకు పోయిన వారి బాధ మరోటి. కొద్ది రోజుల్లో పంటను కోద్దామని అనుకున్న సమయంలో అకాల వర్షం బాగా దెబ్బతీసింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో అన్నదాతకు అపారనష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు, నింపిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. పండ్లు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. మామిడి కాయలు నేలరాలాయి. ఈదురుగాలులకు పలుచోట్ల ఇండ్ల పైకప్పు రేకులు ఎరిగిపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు, భారీ వృక్షాలు నేలకూలాయి. పలుచోట్ల పిడుగులు పడటంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఎపిలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. రహదారులపై భారీ వృక్షాలు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురయ్యారు. సిద్దిపేట జిల్లా రాయపోల్, మిరుదొడ్డి, కుకునూరుపల్లి, కొండపాక, గజ్వేల్ మండలాల్లో మంగళవారం కురిసిన వానకు ధాన్యం తడిసింది. సిద్దిపేట మార్కెట్ యార్డులో పోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో బలమైన ఈదురుగాలులకు విద్యుత్తు స్తంభాలు, చెట్లు విరిగి పడ్డాయి. పిట్టలగూడెంలో గాలివానకు రేకుల ఇండ్లు ధ్వంసమయ్యాయి. చేర్యాల మండలంలోని వీరన్నపేటలో రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో మామిడి కాయలు రాలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పర్ణశాలలో ఈదురు గాలులకు పలు షాపులు, ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయి పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల చెట్లు కూలగా, విద్యుత్తు స్తంభాలు విరిగాయి. గణపురం, మహదేవపూర్, పలిమెల మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది.



ములుగు, ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట, వెంకటాపూర్, వెంకటాపురం మండలాల్లో ధాన్యం రాశులు తడిశాయి. ఖానాపురం, ఆత్మకూరు, చెన్నారావుపేట, వర్ధన్నపేట మండలాల్లో ఈదురుగాలులకు పలువురి ఇంటిపై కప్పులు ఎగిరిపడ్డాయి. జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లో మామిడి కాయలు రాలడం, కూరగాయలు, పండ్ల తోటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లోనే ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయింది. చొప్పదండి, గంగాధరలోని మార్కెట్‌లోనూ ధాన్యం తడిసింది. సీతారాంపూర్‌లో విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. లంబాడి పల్లె గాగిరెడ్డిపల్లి రహదారి మధ్య చెట్టు విరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం తడిసిపోగా, పలువురి ధాన్యం నీటిలో కొట్టుకపోయింది. ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. ధర్మారం, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిముద్దయింది. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాల్లోనూ ధాన్యం తడిసి ముద్దయింది. మక్కపంట నేలవాలింది. గాలికి మామిడికాయలు పూర్తిగా నేలరాలాయి. బొప్పాయి చెట్లు నెలకొరిగాయి. రంగారెడ్డి జిల్లా జోగిపేట వ్యవసాయ మార్కెట్‌తోపాటు చింతకుంట కొనుగోలు కేంద్రాలు, రంసాన్‌పల్లి, దానంపల్లి, మాసన్‌పల్లి, ఎర్రారం శివారుల్లో రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసిసోయింది. హత్నూర, మాధుర గ్రామాల్లో ధాన్యం బస్తాలు తడిశాయి. పెద్దమందడి మండలం అల్వాల గ్రామ శివారులో పిడుగుపాటుకు 48 గొర్రెలు మృతి చెందాయి. ఈ నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. ఎన్నికల పర్యటనల్లో బిజీగా ఉన్నప్పటకి ముఖ్యమంత్రులు వెంటనే సర్వే నిర్వహించాల్సి ఉంది. నష్టోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలి. అప్పుడే వారిలో భరోసా వస్తుంది. ఇకముందు వర్షాల హెచ్చరికలు రాగానే క్షేత్రస్థాయిలో రైతులను అప్రమత్తం చేసి పంటలను కాపాడాలి. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాలి.అప్పుడు పంటనస్టాన్ని తగ్గించుకోగలం అని గుర్తించాలి.

# పిడుగుల వాన పడే అవకాశం

## అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

**అమరావతి,మే8:** బుధ, గురువారాల్లోనూ రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ఈదురుగాలులు వీస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, నెల్లూరు, పల్నాడు, బాపట్ల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని వివరించింది. విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, ప్రకాశం జిల్లాల్లో తేలికపాటినుంచి మోస్తరు వర్షాలకు అవకాశముందని పేర్కొంది. మరోవైపు మంగళవారం కర్నూలు జిల్లా లద్దగిరిలో 43.4, ప్రకాశం జిల్లా ఎంద్రపల్లిలో 43.2, వైఎస్సార్ జిల్లా మద్దూరు, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.9 డిగ్రీల చొప్పున, నెల్లూరు జిల్లా మనుబోలు, నంద్యాల జిల్లా మహానందిలో 42.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం పిడుగుల వాన కురిసింది. భారీ వర్షానికి, ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అరటి, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది. పిడుగుపాట్లకు ఐదుగురు, వేర్వేరు ఘటనల్లో మరో ఇద్దరు మొత్తం ఏడుగురు మృత్యువాత పడ్డారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఊటుకూరులో మొక్కజన్న చేలో పనిచేస్తున్న సమయంలో పిడుగుపాటుకు బందల నాగేంద్రం (52), ఆమె కుమార్తె యంద్రపల్లి నాగరాణి (25) మరణించారు. అదే మండలం కుందిరివానిపాలేనికి చెరదిన ఆవుల కోటేశ్వరరావు (45), బాపట్ల జిల్లా సంతమావులూరు గ్రామానికి చెందిన ఆయన మేనల్లుడు గోపి (25) గొర్రెలను మేపుతుండగా పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందారు. కొబ్బరి చెట్టు విరిగి మీదపడడంతో పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన రైతు నిమ్మల శ్రీనివాస్ (45) అక్కడికక్కడే మృతి చెందారు. వర్షానికి ధాన్యం తడిసిపోకుండా బరకా కప్పేందుకు మోటార్ సైకిల్‌పై తన బాబారు ఇంటికి వెళ్లి బయట నుంచి ఆయనను పిలుస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఆచంటకు చెందిన కౌలు రైతు కంకిపాటి శివయ్య (56) వర్షానికి ధాన్యం బస్తాలు తడవకుండా బరకాలు కప్పుతుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు ఆచంటలోని సిహెచ్‌సికి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం యడవల్లిలో పశువులు మేపేందుకు వెళ్లిన పరస రామారావు (41) పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందారు. ఈదురు గాలులకు కృష్ణా జిల్లా గుడివాడలో పలుచోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో, ట్రాఫిక్ స్తంభించిపోయింది. బస్టాండ్ పూర్తిగా మునిగి పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంకలో అరటి చెట్లు, శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం కేశవరాయపురం, లావేటిపాలెం, జిజి వలస, లావేరు, సంతవలసలో అరటి, బప్పాయి చెట్లు, ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో అరటి చెట్లు విరిగిపడ్డాయి. కృష్ణా జిల్లా బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, అవనిగడ్డ, నాగాయలంక తదితర మండలాల్లో వర్షానికి, ఈదురుగాలులకు మామిడి కాయలు రాలిపోయాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పొలాల్లో ఎండబెట్టిన మొక్కజన్న, కళ్లాల్లో ఎండబెట్టిన ఎండు మిర్చి తడిచిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో గంటన్నరపాటు భారీ వర్షం కురవడంతో రైల్వే స్టేషన్ రోడ్డు, తాడి తోట, శ్యామలా సెంటర్, కంబాల చెరువు ప్రాంతాలు నీట మునిగాయి. హైటెక్ బస్టాండ్ జలమయమైంది. కడియంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కాకినాడ జిల్లాలో శంఖవరం, రౌతులపూడి, ప్రత్తిపాడు మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు, రెడ్డిగూడెంలో వృక్షాలు నేలకొరిగాయి. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లోనూ వర్షాలు కురిశాయి.

# అల్లూరి స్ఫూర్తితో గిరిజనులకు అండ

## - చట్టాలు ఎన్ని ఉన్నా దక్కని భరోసా - న్యాయం కోసం నిరంతరం పోరాటం

**శ్రీకాకుళం,మే8:** తెలుగుజాతి స్ఫూర్తి ప్రదాత, ఆదివాసీల ఆరాధ్య నేత అల్లూరి సీతారామరాజు అమరుడై వందేళ్లు పూర్తి చేసుకుని వందా ఒకటో సంవత్సరంలో అడుగుపెట్టబోతోంది. 1924 మే7న అల్లూరి సీతారామరాజును చెట్టుకు కట్టి కాల్చి చంపారు. ఆనాటికీ నేటికీ గిరిజనుల జీవితాల్లో ఎలాంటిమార్పు చోటుచేసుకోలేదు. ఆనాటి దోపిడీ వ్యవహారం ఇంకాకొనసాగుతోంది. ఆదివాసుల హక్కులను స్వతంత్ర భారతంలోనూ కాలరాస్తున్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు కొన్ని రక్షణలు, హక్కులు కల్పిస్తూ 5,6 షెడ్యూళ్లలో పొందుపర్చారు. షెడ్యూల్ ప్రాంతంలో ఎన్ని చట్టాలు వచ్చినా అవేవీ అమలు కావడం లేదు. 1/70చట్టం ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర-గోదావరి మన్యంలో వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైపోయాయి. వీటిని గిరిజనేతర భూస్వాములు నేటికీ చట్టవిరుద్ధంగా అనుభవిస్తున్నారు.

కాంగ్రెస్ పాలన లో కేంద్రప్రభుత్వం అటవీ రక్షణ చట్టం తీసుకు వచ్చింది. ఈ చట్టం ఆదివాసీలకు అటవీ హక్కులు కల్పించినప్పటికీ, వారి సాగు భూమికి,పోడు భూమికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తూ వచ్చాయి. పోడు భూముల హక్కుల కోసం పోరాడుతున్న ఆదివాసీలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిస్తున్నారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేదు. షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు ఉన్నప్పటికీ మైదాన ప్రాంత కాంట్రాక్టర్లు, పాలకపక్ష నేతలు యథేచ్ఛగా గనులు తవ్వి వందల కోట్లు ఆర్జిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రధానంగా ఆదివాసీ కుటుంబాలే భూమిని, ఊరును, ఉపాధిని కోల్పోయారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వడంలేదు. షెడ్యూల్ ప్రాంతంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు లేవు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీల ఉద్యోగాలకు జీవో నెం:3 రక్షణగా ఉండేది. దానిని సుప్రీం కోర్టు కొట్టివేసింది. అనేక ఆదివాసీ వ్యతిరేక చర్యలు చేపట్టి ఆదివాసీల అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతోంది. ఆదివాసీ చట్టాలను సవరించి, రద్దుపర్చి తీవ్ర అన్యాయం చేస్తోంది. తెగల మధ్య అనైక్యతను పెంచే కుట్రలను చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదు. షెడ్యూల్ ప్రాంత చట్టాలను అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో పంచాయతీలకు పీసా చట్టం ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాముల, వ్యాపారుల, కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నాయి. ఆదివాసీలకు అన్యాయం చేస్తు న్నాయి. నాడు బ్రిటిష్ ప్రభుత్వం ఆదివాసీలతో రోడ్లు, ఘాట్ రోడ్లు వేయించేది. కూలీ చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించేవారు. బ్రిటిష్ అటవీ విధానాన్ని కఠినంగా అమలు జరిపి ఆదివాసీ ల సాంప్రదాయక పోడు వ్యవసాయాన్ని నిషేధించారు. అటవీ ఉత్పత్తులను సేకరించడంపై ఆంక్షలు విధించారు. బ్రిటిష్ రెవెన్యూ చట్టాలు ఆదివాసీల స్వంత భూములు కోల్పోయే పరిస్థితి తీసుకు వచ్చింది. విశాఖ-గోదావరి మన్యంలో తమ జీవనానికి ఏకైక ఆధారమైన భూములను ఆదివాసీలు పెద్ద ఎత్తున కోల్పోయారు. దీనికి తోడు మైదాన ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారులు, అటవీ కాంట్రాక్టర్‌ల్లు యథేచ్ఛగా దోపిడీ సాగించడం, గిరిజనేతరులు పెద్ద ఎత్తున భూముల్ని స్వాధీనం చేసుకోవడం ఆదివాసీల సంప్రదాయ జీవన పరిస్థితిని అతలాకుతలం చేసింది. వారిలో తిరుగుబాటు ఆలోచనలకు కారణమైంది. అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో... ఆదివాసీల మౌలిక సమస్యల పరిష్కారం కోసం, బ్రిటిష్ వలస పాలన అంతంకోసం 1922 ఆగష్టు నుండి 1924 జూన్ వరకు విశాఖ,గోదావరి మన్య ప్రాంతంలో మహోధృ త పోరాటం సాగింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఈ పోరు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మన్యం విప్లవంగా ప్రాచుర్యం పొందింది. మన్య విప్లవం ప్రారంభమై వంద సంవత్సరాలవుతోంది. ఆ పోరాట లక్ష్యాలు నేటికీ నెరవేరలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు అయ్యింది.

# మరో రెండురోజులు అకాల వర్షాలు

## అప్రమత్తం చేసిన వాతావరణశాఖ

**హైదరాబాద్,మే8:** తీవ్ర ఎండలకు అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇరు రాష్ట్రాల్లో దట్టమైన మబ్బులు, ఈదురు గాలులతో వాతావరణం చల్లబడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ జిల్లాలకు భారత వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీచేసింది. వరుసగా రెండ్రోజులు వేర్వేరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పోలీసుశాఖ కూడా అప్రమత్తమైంది. పిడుగులు పడే ప్రమాదం ఉండడంతో ఎవరూ చెట్ల కిందకు వెళ్లవద్దని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను తాగవద్దని హెచ్చరించింది. అలాగే, శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే 100కి డయల్ చేయాలని కోరింది. ఇకపోతే హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురు గాలులతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా చోట్ల ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచే జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్.ఏ.ఎం రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన కెసిఆర్

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా సాగిన పాలన

### కాంగ్రెస్ పాలనలో తిరోగమన చర్యలు: వేముల

**నిజామాబాద్,మే8:** రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పునరంకితం అవుతామని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డిఅన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ నెరవేర్చారని, అందుకే ప్రజల్లో కెసిఆర్ పట్ల ఆదరణ తగ్గలేదని అన్నారు. ఈ తొమ్మిళ్ళ కాలంలో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశామని అన్నారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరిచేర్చామని ఆయన చెప్పారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా 30 ఏళ్ళప్రజల ఆకాంక్షలు నెరవేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళల వికాసమే లక్ష్యంగా పనిచేశామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్స్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు మహిళా వికాసానికి దోహదం చేసాయని చెప్పారు. గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించామన్నారు. బీళు గా మారిన వేలాది ఎకరాలను మిషన్ కాకతీయ పంట పొలాలుగా మార్చి సస్యశ్యామలం చేసామని తెలిపారు. తద్వారా తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చామని చెప్పారు. అయితే ఈ పథకాలు ఇప్పుడు పడావు పడ్డాయన్నారు. కాంగ్రెస్ విచారణలు, ఎంక్వైరీలతో కాలక్షేపం చేస్తూ పనులను పక్కన పెట్టిందన్నారు. అందుకు మళ్లీ సాగు,తాగునీటి సమస్యలు ముందరికి వచ్చాన్నారు. అలాగే కరెంట్ కోతలు విపరీతంగా ఉంటున్నాయని అన్నారు. ఇవన్నీ పోవాలంటే బిఆర్ఎస్ బలంగా ఉండాలన్నారు. నిజామాబాద్ ఎంపి అబ్యర్థి బాజిరెడ్డికి ఓటేసి గెలిపించాలన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

## అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

**నిజామాబాద్,మే8:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పా టులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో కల్లాల్లోనే ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నాయి. ఇటీవలి వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధానన్యం వర్షం ధాటికి కొట్టుకు పోయింది. ఇదంతా మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం జరిగిందే తప్ప మరోటి కాదు. ధాన్యం రాగానే వెంటనే కాటాలు పెట్టడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆచరణలో మాత్రం ఆమడ దూరంలో ఉండటం రైతులకు శాపంగా పరిణమించింది. జిల్లాల్లో కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాలేదు. పంట దిగుబడికి సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి నప్పటికీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదు. 20 రోజుల క్రితం నుంచే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి కసరత్తు ప్రారంభించిన అధికార యంత్రాంగం ఆచరణలో పెట్టడంలో మాత్రం వెనుకబడి పోయింది. ఫలితంగా ఆరుగాలం శ్రమించి, అధిక వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేసిన వరి పంట మూడు రోజుల క్రితం గాలివాన బీభత్సానికి కకావికలం అయింది. ఇటీవలి కురిసిన అకాల వర్షానికి పంటంతా నీట మునగగా, రైతన్నకు తీరని నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా జిల్లాల్లోవందల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పంట కోతకు వచ్చే సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని ఉంటే తమకు అకాల నష్టం జరిగి ఉండేది కాదని రైతులు అభిప్రాయపడుతున్నారు. యాసంగి సీజన్‌లో ముందుగా సాగు చేసిన చోట దాదాపు నెల రోజుల క్రితమే వరి కోతలు ప్రారంభం కాగా దిగుబడి అంచనాకు సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తీరా పంట కోసి ఆరబెట్టిన తరువాత అ కాల వర్షం కురిసి ధాన్యం మొత్తం తడిసిపోయింది. కొంత మొత్తం వరదలకు కొట్టుకొని పోయింది. అధికారులు సకాలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఉంటే పంటను అమ్ముకొనే వారమని రైతులు వాపోతున్నారు.

# కెసిఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు శాపం

## - రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన ఘనుడు

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మే8:** కేసీఆర్ అవలంబించిన, అప్పులు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అత్యధిక పార్లమెంట్ సీట్లు గెల్చుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదన్నారు. ఆ పార్టీని ప్రజలు మర్చి పోయారని, అవితి వరకే గుర్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వెళ్లి ప్రతీ ఇంటిని, ప్రతీ పౌరుడుని కదిలిస్తున్నామని ఆయన చెప్పారు. గత పదేళ్ల కేసీఆర్ పాలన దారిద్రపు పాలనని షబ్బీర్ అభివర్ణించారు. తెలంగాణకు కాపలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టు కుని దోచుకున్నారని మండిపడ్డారు. ఎంపీ కవిత భర్త పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని మధుయాష్కీ చెప్పారు. కవిత లిక్కర్ కేసుపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. ఏ వ్యాపారాలు చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. మియాపూర్ భూ కుంభకోణం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని, దాని వెనకాల కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఉండొచ్చని మధుయాష్కీ ఆరోపించారు.

# ఎన్నికల వేళ..మద్యం అమ్మకాల జోరు !



ఎన్నికల వేళ మద్యం అమ్మకాలు పెరిగాయి. ఫలానా పార్టీ అన్న తేడా లేకుండా అన్ని పార్టీలు మద్యం డంపులను ఏర్పాటు చేసుకుంటున్నాయి. కార్యకర్తలు కూడా మందులేనిదే అడుగు బయటపెట్టడం లేదు. దీనికితోడు ఎండాకాలం కావడంతో బీర్లకు యమ గిరాకీ పెరిగింది. ఎన్నికల సమయం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఇకపోతే మద్యంపై అదుపు లేకుండా పోతోంది. ఇటీవల వరుసగా గంజాయి, మాదక ద్రవ్యాల పట్టివేత సంచలనంగా మారింది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని తనిఖీలు ముమ్మరం చేయడంతో డ్రగ్స్‌తో పాటు, గంజాయి పట్టుబడుతోంది. ఇకపోతే సులువుగా డబ్బు సంపాదించాలనుకున్న వారు ఈ వ్యాపారంలోకి దిగుతున్నారు. విస్తుగొలిపే విషయం ఏమంటే చదువుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఇందులో పడిపోతున్నారు. తేలికగా డబ్బు సంపాదన కోసం ఈ వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. మరోవైపు మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. ఎపిలో మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయవనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడు తోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చిన ఎపి సిఎం జగన్ ఇప్పుడా ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల్లో కనీసం మాటమాత్రంగా అయినా మాట్లాడడం లేదు. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు ఎన్నికల ప్రచార వేళ అమ్మకాలు పెరిగాయి. పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. ఏ పార్టీ అయినా మద్యం, ముక్క ఉండాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నకల తేదీలు దగ్గర పడుతున్న వేళ..అన్ని పార్టీల కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షాలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్దికోసం నానాయాగీ చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్న పిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతు న్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శి స్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించు కోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది. విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం రాగలదు.

# కిసాన్ సమ్మాన్‌కు తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్య

**రేషన్‌కార్డులో ఒక్కరికి మాత్రమే వర్తింపు**

**రూ.10 వేల పెన్షన్ అందుతున్నా అంతే**

**ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేసినా మాయం**



**జగిత్యాల** రైతుబంధు.. ఈ పేరు వింటే వెంటనే కేసీఆర్ గుర్తొస్తారు. పెట్టుబడి సాయం కింద రైతులకు అందించే సాయం ఐక్యరాజ్యసమితి ప్రశంసలు సైతం అందుకుంది. సమయం రాగానే టంచన్‌గా రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. వాటిని పెట్టుబడిగా పెట్టుకుని అన్నదాతలు సంతోషంగా పంటలు సాగుచేసేవారు. కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేసిన రైతుబంధు పథకాన్ని స్ఫూర్తిగా తీసుకున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 2018 డిసెంబర్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఓ పథకాన్ని తీసుకొచ్చింది.ఇందులో భాగంగా ఐదెకరాల లోపు భూమి ఉన్న చిన్నసన్నకారు రైతులకు ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతల్లో అంటే ఏప్రిల్, ఆగస్టు, డిసెంబర్ మాసాల్లో అందిస్తామని ప్రకటించింది. నాడు అట్టహాసంగా ప్రారంభించిన ఈ పథకం ఇప్పుడు చిక్కిశల్యమవుతున్నది. అర్థంపర్థంలేని ఆంక్షలు రుద్దుతూ లబ్ధిదారులను ఒక్కొక్కరుగా తొలగిస్తున్నది. నాడు కేసీఆర్ హయాంలో ఒక్కటంటే ఒక్క నిబంధన కూడా లేకుండా స్వేచ్ఛగా పథకాన్ని అనుభవించిన అన్నదాతలు కిసాన్ సమ్మాన్ విషయంలో మాత్రం ఆంక్షల వలయంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు.

**సగానికి సగం తగ్గిన లబ్ధిదారులు**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ రైతుబంధు పేరుతో పంటసాయంగా ఎకరానికి రూ. 5 వేల సాయాన్ని ప్రకటించారు. రైతు సంక్షేమం, పెట్టుబడి సాయం కోసం అమలు చేసిన ఈ పథకంపై ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసలు కురిపించింది. పథకం ప్రారంభించిన తర్వాత ప్రతి ఏటా లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వచ్చింది తప్పితే తగ్గింది లేదు. అదే సమయంలో కేంద్రం తీసుకొచ్చిన కిసాన్ సమ్మాన్ మాత్రం ఏడాదికేడాది బక్కచిక్కిపోతున్నది. 2019-20 సంవత్సరంలో 8.23 కోట్లు ఉన్న లబ్ధిదారుల సంఖ్య 2023-24లో 7.56 కోట్లకు పడిపోయినట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఒక్క జగిత్యాల జిల్లాలోనే లబ్ధిదారుల సంఖ్య వేలల్లో పడిపోయింది. డిసెంబర్ 2018లో ఈ పథకం ప్రారంభం కాగా, జిల్లాలో 1,44,545 మంది రైతులకు రూ.28.91 కోట్ల పంటసాయం అందింది. నిరుడు ఆగస్టులో 15వ క్వార్టర్ నాటికి లబ్ధిదారులకు అందిన సాయం రూ. 14.23 కోట్లకు పడిపోయింది.అంటే ఈ మధ్యకాలంలో ఏకంగా 51 శాతం మంది లబ్ధిదారులను అంటే 73,405 మంది రైతులను వివిధ కారణలను సాకుగా చూపి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పరిధి నుంచి తొలగించారు.

**పెరుగుతూ పోయిన రైతుబంధు సాయం**

కేంద్ర సర్కార్ ఇచ్చే పంట సాయం రోజురోజుకూ చిక్కి శల్యమైతే, రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుబంధు సాయం మాత్రం అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. 2018లో అప్పటి ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు ప్రారంభించింది. జగిత్యాల జిల్లాలో మొదటి ఏడాది 1,76,928 మంది రైతులకు రెండు దఫాల్లో రూ.310.97 కోట్ల పంట పెట్టుబడిని రైతుబంధు కింద అందజేసింది. ఈ సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూ వచ్చింది.

# సామాన్యులకు ధరాఘాతం

## - ధరల దాడిపై కిమ్మనని పాలకులు - ఎన్నికల వేళ పట్టింపులేని నేతలు

**న్యూఢిల్లీ:** అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతు న్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. మరింత అదనంగా జిఎస్టీ వాయిస్తోంది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో ధరలపై గట్టిగా మాట్లాడడం లేదు. దీనికితోడు జిఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.600 వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1150అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.800కు పైనే చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఈ ధరలపై పాలకులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఏ వస్తువు రేటు ఎందుకు పెంచుతున్నారో ఎవరికీ తెలియడం లేదు.

# ప్రశ్నించే గొంతుక కావాలి!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఉంటుంది..ఒటుకు విలువా ఉంటుంది. అందుకే భారత ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరేదేనికి లేదు. ఓటుకు విలువ ఉందికాబట్టే రాజకీయ పార్టీలు, నేతలు మనచుట్టూ తిరుగుతున్నారు. దీనినిబట్టి మన ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం వేసే ఓటు దేశాన్ని కాపాడగలదు..దేశాన్ని బలోపేతం చేయగలదు. మన రాతను మార్చగలదు...కాబట్టి ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలి. నాకెందుకు లే అన్న నిర్లిప్తత నుంచి మనమంతా బయట పడాలి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకుండా నిర్లిప్తత పాటించడం, పోలింగ్ కేంద్రాలకు వెళ్లక పోవడం అన్నది నేరంగానే చూడాలి. బాధ్యతారహిత చర్యగా చూడాలి. మనం వేసే ప్రతి ఓటు దేశహితం కోరేదని గుర్తించాలి. అందుకే ఓటును ఆచితూచి, ఆలోచించి అర్హులైన వారికే వేయాలి. మనకెవ్వరూ నచ్చలేదని నిర్లక్ష్యంగా ఉండరాదు. మనకు ఉన్న ఎన్నికల వ్యవస్థ బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అదే సందర్భంలో రాజకీయా నేతలకు అధికారాన్ని కూడా కట్టబెడతాయి. ఓ మంచి వ్యక్తి చేతిలో ప్రజాస్వామ్యం ఉంటే అది మరింత బలపడుతుంది. లేదంటే ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యం అధికారం కోసం ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు గతంలో పాలించిన పాలకులు మంచిచెడులను విశ్లేషించి మనమంతా ఓటేయాలి. తప్పకుండా ఓటేయాలి. మన పక్కన ఉండేవారిని ఓటేసేలా చేయాలి. 2024 ఎన్నికల షెడ్యూల్ లో ఇప్పటికే రెండు దఫాల ఎన్నికలు ముగిసాయి. కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. ప్రజాస్వామిక మూల స్తంభాలు బలపడాలంటే..మన సమాజంలో మనం బలంగా ఉండాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తించాలి. ప్రజలు ఎవరు ఆదరించారు... ఎవరు నిర్లక్ష్యం చేశారు..ఎవరు చిత్తశుద్దిగా పనిచేశారన్నదే ప్రాతిపదికగా మనం ఓటును వినియోగించు కోవాలి. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాలతో మోసపోకుండా, ఆచరణల్లో నిజాయితీని ప్రదర్శించిన పార్టీలనే ఎన్నుకునేందుకు మనం ఓటును ఉపయోగించుకుంటే అది ఒకశక్తిగా పనిచేస్తుంది. అందుకే పేదలపేరు చెప్పి అధికారం అనుభవించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖజానాను గుల్లచేసేవారిపట్లా అప్రమత్తంగా ఉండాలి. ఇబ్బడిముబ్బడిగా ప్పులు వేస్తూ పోయే పాలకుల పట్లా మనం అప్రమమత్తగా ఉండాలి. మనం వేసే ఓటు మనకూ బాణంలా గుచ్చుకుఓకుండా చూసుకోవాలి. పేదలు పేదలుగానే ఉన్నారు. పేదరికం, పేదల పేర్లు చెప్పి ఇంకెంతకాలం మనం జీవితాలు గడపాలి. పాలకుల నిర్ణయాలకు మనమెందుకు బలికావాలి. వారి విలాసాలకు మనమెందుకు కారణం కావాలి. మనోటుతో మన కంట్లో పొడిచే నాయకులు మనకెందుకో ఆలోచించాలి. చాలామంది భారతీయులు ఇంకా పేదరికం నుండి బయటపడనే లేదు.

# విద్వేష రాజకీయాలు సరికాదు !

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటిపార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్నయినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్చిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతలి కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి.

కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి.

## తడిసిన ధాన్యం కొనుగోలు పై స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**గోదావరిఖని టౌన్ మే 8**
అకాల వర్షానికి తడిన ధాన్యం ప్రతి గింజను కొంటాం రైతులు అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి.అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ధైర్యం చెప్పారు. తడిసిన ప్రతి గింజను కొంటాం పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా రైతులందరూ అధర్యపడవద్దు, నేను స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడానని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా అధికారులు గానీ సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తే నా దృష్టికి తీసుకురండి వెంటనే పరిష్కరిస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతన్నకు నష్టం



**తుర్కపల్లి మే 08**
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులు పూర్తిగా నష్టపోతున్నారని తుర్కపల్లి మండల భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మం డలం మాదాపూర్ గ్రామ ంలోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బంది రాలేదని, ధాన్యం వెంటనే కొనుగోలు చేసేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయక ప్రభుత్వం గత మూడు రోజుల నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిసినా కూడా వడ్ల కొనుగోలును వేగవంతం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు నష్టం వాటిల్లకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ సీతరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**తుర్కపల్లి మే 08 ల**
.అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తుర్కపల్లి మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంట నష్టం వాటిల్లిందని అదేవిధంగా మామిడి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవసాయ అధికారులచే పంట నష్టాన్ని, మామిడి తోటల నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వం పరంగా నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని అన్నారు .మండల కేంద్రానికి చెందిన ఎండి యాకూబ్ 10 ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు పూర్తిగా రాలి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు.

## ఇంటింటికి బిజెపి ప్రచారం

**గోదావరిఖని టౌన్ మే 8 :-**పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు రామగుండం నియోజకవర్గం బీజేపీ జనగామ మండలం 29వ డివిజన్ జియం కాలనీ,బాపూజీనగర్ 83,84వ పోలింగ్ బూత్ లలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం జరిగింది. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కరపత్రాలు పంచుతూ వాడవాడలా ప్రచారం చేసినారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోదీ చేస్తున్న సంక్షేమ పథకాలు



అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు పేదలకు ఉచిత రేషన్ బియ్యం,5లక్షల రూపాయల వరకు ఆయుస్మాన్ భారత్ , ప్రధానమంత్రి యోజన కింద 4కోట్లకుపైగా పేదలకు పక్క ఇండ్లు అందజేశారని తెలిపారు. ప్రపంచ దేశాలు భారత ప్రధాని నరేంద్రమోదీ వైపు చూస్తున్నారని దేశంలోని 400 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయం సాధించి మోదీ మూడవసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని వారు పేర్కొన్నారు బూత్ అధ్యక్షులు వద్దేపల్లి సదానందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక,మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్,అడ్డురి రాజేష్,మంద శ్రీనివాస్ కుమ్మరి మల్లేష్ పంగ రవి కాసిపేట సంతోష్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించాలి

### నేను నాయకుడిని కాదు సేవకుడునిగా పనిచేస్తాను - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







**రాజాపేట మే 08 :-**భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలోని ఎన్.కె ఫంక్షన్ హాల్లో మండల ముఖ్య నాయకుల తో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయల పనులను చేసినట్లు తెలిపారు గంధ మల్ల రిజర్వాయర్ను 1.5 టిఎంసి గా మార్చనున్నట్లు తెలిపారు ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు గడీల పాలన పోయింది ఢిల్లీ పాలన పోవాలని అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్రంలో బిజెపిని ఓడించాలని అన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఎంపీ స్థానాలను గెలిపించి కానుకగా ఇవ్వాలని మరియు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ దేయమని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకము లో కూలీలకు దినసరి కూలి 400 రూపాయలు వేతనం ఇవ్వనున్నాది .అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కు ఎంత మెజారిటీ ఇచ్చారు ఎంపీకి కూడా లక్ష మెజార్టీ ఇవ్వాలని అన్నారు రాష్ట్రంలో మొత్తం 14 ఎంపీలు గెలుస్తామని అన్నారు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి ప్రచారాన్ని ఇంటింటికి నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడిగ పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**తుర్కపల్లి మే 08**
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్లో మండల ముఖ్య నాయకుల తో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయల పనులను చేసినట్లు తెలిపారు గంధ మల్ల రిజర్వాయర్ను 1.5 టిఎంసి గా మార్చనున్నట్లు తెలిపారు ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు గడీల పాలన పోయింది ఢిల్లీ పాలన పోవాలని అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్రంలో బిజెపిని ఓడించాలని అన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఎంపీ స్థానాలను గెలిపించి కానుకగా ఇవ్వాలని అన్నారు అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కు ఎంత మెజారిటీ ఇచ్చారు ఎంపీకి కూడా లక్ష మెజార్టీ ఇవ్వాలని అన్నారు రాష్ట్రంలో మొత్తం 14 ఎంపీలు గెలుస్తామని అన్నారు కార్యకర్తలు సైనికులు వాలే పనిచేసి ప్రచారాన్ని ఇంటింటికి నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు ఏలగల రాజయ్య మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్రెడ్డి




నాయకులు పూలపల్లి వెంకటేష్ గడ్డమీది నిఖిల్ గౌడ్ బాలు యాదవ్ సుంకరిసెట్టయ్య పాస్నల కిష్టయ్య మారగొని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్ బొత్త రాములు సోమల వెంకటేష్ బాబు నాయక్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి వెలగల వెంకటేశ్వర్లు ఎరుకల వెంకటేష్ గౌడ్ , బొల్లారం జగదీష్, బోయిన్ మైపాల్, పాముల రాజు, కూరెళ్ల బాలకృష్ణ, , ఆకుల శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్

**గోదావరిఖని మే 8**
:-బుధవారం రోజున సింగరేణి ఎస్ అండ్ పి సీ లను కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ మాట్లాడుతూసింగరేణి కార్మికులను మాయమాటలతో మోసం చేసిన కేసీఆర్ మళ్లీ కపట ప్రేమ కురిపిస్తుండు, అద:పాతాళానికి పోయిన కేసీఆర్,కొప్పుల ఇక అంధకారంలోకే.పదేళ్లు కలిసి కాపురం చేసిన బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసి భారీగా ముడుపులకు శ్రీకారం చుట్టినారు.ఆర్.ఎఫ్.సి.ఎల్ ని వెంకటస్వామి ఏర్పాటు చేస్తే చందర్ అందులో కొలువులు అమ్ముకుండు. కాకా వారసుడు వంశీకృష్ణను గెలిపిస్తే కార్మికుల ఇన్కమ్ టాక్స్ కు వెసులుబాటు కల్పిస్తాం, సింగరేణి కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తాం, ఎన్నికలు పూర్తయిన వెంటనే కార్మికుల ఇళ్లకు పట్టాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు 200 గజాల స్థలాన్ని ఇవ్వడానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం.ఈనెల 13న దేశంలో జరుగనున్న పార్లమెంటరీ ఎన్నికలలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కౌన్సిల్ ఇండియా కూటమి అభ్యర్థి స్వర్గీయ దివంగత నాయకులు పెద్దపెల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కీర్తి శేషులు గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కుమారుడు యువ నాయకుడు, ప్రతిభావంతుడు గడ్డం వంశీ కృష్ణ ని పెద్దపెల్లి ఎంపీ గా గెలిపించడమే లక్ష్యంగా రామగుండం పరిధిలోని బొగ్గు మైన్స్ ఏరియాలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని కార్మికుల మద్దతు కూడగడుతూ సింగరేణి కార్మికులను మోసం చేసిన కెసిఆర్ అని, మళ్లీ ఏ మొహం పెట్టుకొని కపట ప్రేమను కురిపిస్తున్నాడని.

సింగరేణి కార్మికులను మోసం చేసి బినామీ పేర్లతో కాంట్రాక్టులు రాబట్టుకొని సింగరేణి సంస్థను కొల్లగొట్టింది కేసీఆర్ అని,కార్మికులు విషవాయువులు వెలువబడుతున్న ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులను నిర్వర్తించి అనారోగ్యాల బారిన పడుతుంటే ఏనాడు కూడా స్పందించని కెసిఆర్ ఇవ్వాలా కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేయండి అని ఏ



మొహం పెట్టుకొని అడుగుతున్నాడని, అందుకు తగిన బుద్ధి త్వరలోనే సింగరేణి కార్మికులు చెప్పబోతున్నారన్నారు.
బిజెపి,బీఆర్ఎస్ రెండు పది సంవత్సరాలు కలిసి కాపురం చేసి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు శ్రీకారం చుట్టాయన్నారు.సింగరేణి కార్మికులకు ఇళ్ల పట్టాలతో పాటు సొంతంటి కలను నెరవేరుస్తాం, ఎన్నికలు పూర్తయిన వెంటనే కాంట్రాక్టు కార్మికులతో పాటు ఇల్లు లేని కార్మికులందరికీ 200 గజాల స్థలాన్ని త్వరలో ఇంటి నిర్మాణానికి అందజేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. గడ్డం వంశీకృష్ణను చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే సెంట్రల్ ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ నుండి వెసులుబాటుతోపాటు కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవకాశం ఉంటుందని వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించండి అని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. సింగరేణి కార్మికుని చెమట చుక్కతో అటు కవితమ్మ ఇటు ఈశ్వర్, అక్కడ కెసిఆర్ కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారన్నారు. ప్రతి సింగరేణి కార్మిక కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అండగా నిలుస్తుందని సింగరేణి కార్మిక క్షేత్రాన్ని సింగరేణి కారిడారుగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని రాబోయే రోజుల్లో పారిశ్రామిక క్షేత్రం ఇండస్ట్రీ హబ్ గా మారబోతున్నదని కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికుల పక్షపాతి అని అవినీతి రహిత సమాజ స్థాపన ధ్యేయంగా కట్టుబడి పని చేస్తామని ఎవరైనా అవినీతికి పాల్పడితే నాకు సమాచారం ఇవ్వండని వారికి తగిన బుద్ధి చెప్పిస్తామని ఈ సందర్భంగా సమావేశంలో మరియు పత్రిక సమావేశంలో మాట్లాడడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్,కార్పొరేటర్లు,ఫ్లోర్ లీడర్లు, ఐఎన్టీయూసీ నాయకులు, సింగరేణి కార్మికులు, ఆయా విభాగాల అధ్యక్షులు, పలు విభాగాల నాయకులు ప్రముఖ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధోనీ రికార్డును బద్దలు కొట్టిన శాంసన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో కేవలం 10 మంది బ్యాట్స్‌మెన్స్ మాత్రమే 200ం సిక్సర్లు కొట్టారు. ఈ జాబితాలో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ 9వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో పాటు ధోనీ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డును కూడా మహేంద్ర సింగ్ బద్దలు కొట్టాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ 56వ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 222 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ తరపున శాంసన్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన శాంసన్ 46 బంతుల్లో 6 భారీ సిక్సర్లు, 8 ఫోర్లతో 86 పరుగులు చేశాడు. ఈ 6 సిక్సర్లతో మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న గొప్ప రికార్డును శాంసన్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో 200 సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా మహేంద్ర సింగ్ ధోనీ రికార్డు సృష్టించాడు. కేవలం 165 ఇన్నింగ్స్‌ల్లోనే ధోనీ ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు ఈ రికార్డును సంజూ శాంసన్ చెరిపేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 సిక్సర్లతో సంజూ శాంసన్ కేవలం 159 ఇన్నింగ్స్‌ల్లో 200 సిక్సర్లు పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అతి తక్కువ ఇన్నింగ్స్‌లో రెండు వందల సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. సంజూ శాంసన్ అర్ధ సెంచరీతో చెలరేగినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించలేదు. 222 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 20 ఓవర్లలో 201 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో 20 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

# సంజూ శాంసన్ ఔట్‌తోనే మ్యాచ్ ఓడిపోయాం: కుమార సంగక్కర





సంజూ శాంసన్ ఔట్ అవ్వడం వలనే తాము మ్యాచ్ ఓడిపోయామని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ డైరెక్టర్ కుమార సంగక్కర అన్నాడు. మ్యాచ్ చాలా కీలక దశలో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయం రావడం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు. ఏదేమైనా క్రికెట్ ఆటలో అంపైర్ తీసుకున్న నిర్ణయానికే కట్టుబడాల్సి ఉంటుందని సంగక్కర పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో భాగంగా మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ వివాదాస్పద తీరుతో ఔట్ అయిన విషయం తెలిసిందే. సంజూ ఇచ్చిన క్యాచ్‌ను షాయ్ హోప్ అద్భుతంగా పట్టినా.. అతడు బౌండరీ లైన్‌ను తాకినట్లు రీప్లేలో కనిపించింది. సంజూ శాంసన్ ఔట్‌పై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ నడుస్తోంది. థర్డ్ అంపైర్ నిశితంగా పరిశీలించి ఉంటే బాగుండేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ డైరెక్టర్ కుమార సంగక్కర స్పందించాడు. 'క్యాచ్ పట్టిన విధానంపై ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది. రిప్లేల్లో చూసిన కోణాలను బట్టి అభిప్రాయం మారుతూ ఉంటుంది. వీడియోను చూస్తుంటే.. షాయ్ హోప్ బౌండరీ లైన్‌ను తాకినట్లే అనిపిస్తుంది. ఇలాంటి వాటిపై థర్డ్ అంపైర్‌కు కూడా నిర్ణయం తీసుకోవడం చాలా కష్టమే. మ్యాచ్ కీలక దశలో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయం రావడం మమ్మల్ని నిరాశకు గురి చేసింది' అని సంగా అన్నాడు. 'ఆటలో అంపైర్ లేదా థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయానికే కట్టుబడాల్సి ఉంటుంది. సంజూ శాంసన్ ఔట్‌పై మా అభిప్రాయం విభిన్నంగా ఉంది. అంపైర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకుంటాం. ఈ మ్యాచ్‌ను తప్పకుండా గెలిచేవాళ్లం. సంజూ ఔట్‌తోనే మ్యాచ్ ఓడిపోయాం. ఢిల్లీ ప్లేయర్స్ అద్భుతంగా ఆడారు. చివరి వరకూ పోరాడి విజయం సాధించారు. నాణ్యమైన బౌలింగ్‌తో కట్టడి చేశారు. ఈ సీజన్‌లో సంజూ బాగా ఆడుతున్నాడు. జట్టులో అతడి పాత్రపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాడు. సోషల్ మీడియాకు సంజూ దూరంగా ఉంటాడు. వ్యక్తిగతంగా చాలా ప్రైవసీని కోరుకుంటాడు' అని కుమార సంగక్కర తెలిపాడు.

# ఉత్కంఠగా మారిన ప్లేఆఫ్స్ రేసు..

## రేసులో మ్నిలిచిన ఢిల్లీ, బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 ఫుల్ జోష్‌లో ఉంది. ఈ %ఖూా% సీజన్ 2024లో, అనేక రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ప్రస్తుత ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ 542 పరుగులతో అగ్రస్థానంలో ఉండగా, బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా 18 వికెట్లతో అందరికంటే ముందున్నాడు. ఈసారి ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఆటగాళ్ల మధ్య పోటీ నెలకొంది. వచ్చే టీ20 ప్రపంచకప్‌లో బాగా ఆడి తమ తమ జట్లను మ్యాచ్‌లో గెలిపించడమే ప్రతి ఆటగాడి లక్ష్యంగా మారింది. అయితే, ఐపీఎల్‌లో ప్లేఆఫ్‌ల పోరు కొనసాగుతోంది.

%ఖూా% 2024లో మొత్తం 10 జట్లు ఆడుతున్నాయి. అందులో టాప్ 4 జట్లు మాత్రమే ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకుంటాయి. ప్లేఆఫ్‌ల రేసులో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి. రెండు జట్లు పాయింట్ల పట్టికలో 1, 2 స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇరు జట్లు 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో 16 పాయింట్లతో ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంకా 3 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో జట్టు ఒక్క మ్యాచ్ గెలిచిన వెంటనే ప్లేఆఫ్‌కు చేరుకుంటుంది. దీంతో పాటు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ప్లేఆఫ్‌ల కోసం గట్టి పోటీ నెలకొంది. ఈ నాలుగు జట్లు తలా 12 పాయింట్లతో ప్లేఆఫ్ రేసులో ఉన్నాయి. ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉన్నందున రేసులో ముందుంది. హైదరాబాద్, చెన్నై, లక్నో ఇంకా 3 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. మూడు జట్లూ తమ అన్ని మ్యాచ్‌లు గెలిచి 18 పాయింట్లకు చేరుకోవాలనుకుంటున్నాయి. ఇది కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా 2 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఢిల్లీ ముందుకు వెళ్లాలంటే 2 మ్యాచ్‌లలో 2 గెలవడం తప్పనిసరిగా మారింది. ఐపీఎల్ ప్లేఆఫ్‌లు మే 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో టాప్ 4 జట్లు సెమీఫైనల్, ఫైనల్స్‌లో చోటు కోసం ఒకదానితో ఒకటి ఢీకొంటాయి. ప్రతి జట్టు %ఖూా%లో మొత్తం తలో 14 మ్యాచ్‌లను కలిగి ఉంటుంది. ప్రతి విజయంతో 2 పాయింట్లను పొందుతుంది. 14 మ్యాచ్‌ల్లో ఏ జట్టు ఎక్కువ పాయింట్లు సాధిస్తుందో ఆ జట్టు చివరికి ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తుంది. జట్లకు సమాన పాయింట్లు ఉన్నప్పుడు, మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు అర్హత పొందుతుంది.

# సెల్ఫీ కోసం వచ్చిన అభిమానిపై షకీబ్ చిర్రుబుర్రు





బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్, మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ శివాలెత్తాడు. సెల్ఫీ కోసం వచ్చిన ఓ అభిమానిపై చిర్రుబుర్రులాడాడు. అంతేకాకుండా.. అతని మెడపట్టి గెంటేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. గతంలో పలుమార్లు అభిమానులపై చేయిచేసుకున్నాడు షకీబ్. అయితే.. ఈసారి ఏకంగా మెడ పట్టుకుని గెంటేశాడు. ఈ సంఘటన వివరాల్లోకి వెళ్తే.. ధాకా ప్రీమియర్ లీగ్‌లో షేక్ జమాల్ ధన్మోండి క్లబ్ కు షకీబ్ అల్ హసన్ ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో.. టాస్ వేస్తున్న సమయంలో ఓ అభిమాని గ్రౌండ్ లోకి తన దగ్గరికి వచ్చి షకీబ్ ను సెల్ఫీ కావాలని అడిగాడు. దానికి కుదరదు వెళ్లు అంటూ నిరాకరించాడు. అభిమాని పలుమార్లు సెల్ఫీ కావాలని విసిగిస్తుండటంతో కోపంతో మెడపట్టుకుని ఈడ్చాడు. అయితే.. షకీబ్ తీరు పట్ల క్రికెట్ అభిమానులు, నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులపై ఇలా చేయి చేసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే.. 37 ఏళ్ల ఈ స్టార్ ప్లేయర్ కు ఇలాంటి కాంట్రవర్సీలు కొత్తేం కాదు.. ఫీల్డ్‌లో అత్యంత కోపిష్టి బంగ్లాదేశ్ ప్లేయర్ ఎవరైనా ఉన్నారంటే ముందుగా గుర్తొచ్చే ఈయన పేరే. ఇలాంటి సంఘటనలతో షకీబ్ పలుమార్లు వార్తల్లోకెక్కాడు. దేశవాళీ లీగ్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయంపై చిర్రెత్తుకుపోవడం, స్టంప్‌లను తన్నేయడం, సెల్ఫీలంటూ వచ్చిన అభిమానులపై చేయెత్తడం వంటి విషయాలతో తరచూ వార్తల్లో నిలుస్తుంటాడు.

# జూన్‌లో ఐటెల్ ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్

# ఐటెల్ ఎస్24.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఎస్24 ఫోన్‌ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. గత నెలలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరించారు. 108-మెగా పిక్సెల్ సెన్సర్ ప్రైమరీ సెన్సర్‌తో వస్తోంది. జూన్ నెలలో భారత్ మార్కెట్లో ఐటెల్ ఎస్24 ఫోన్ ఆవిష్కరిస్తారని సమాచారం. ఈ ఫోన్ ధర రూ.10 వేల లోపు ఉంటుందని భావిస్తున్నారు. ఐటెల్ ఎస్24 ఫోన్ కొనుగోలు చేసిన వారికి లాంచ్ డే ఆఫర్ కింద ఐటెల్ ఐకాన్ స్మార్ట్ వాచ్ ఫ్రీగా అందజేస్తారు. ఈ వాచ్ ధర రూ.2,095 ఉంటుందని భావిస్తున్నారు. మీడియాటెక్ హెలియో జీ91 ఎస్వోసీ చిప్ సెట్ ఉంటది. కలర్ చేంజింగ్ బ్యాక్ ప్యానల్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఐటెల్ ఎస్24 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. మూడు కలర్ ఆప్షన్లు %-% కోస్ట్ లైన్ బ్లూ, డాన్ వైట్, స్టారీ బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటది. మీడియాటెక్ హెలియో జీ91 చిప్ సెట్, 18 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.6 అంగుళాల హెచ్డీం (1,612%ఇ% 720 పిక్సెల్స్ రిజొల్యూషన్) డిస్ ప్లే, 8-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్) మద్దతుతో 108-మెగా పిక్సెల్ శాంసంగ్ ఐసోసెల్ హెచ్ఎం6 సెన్సర్, 3ఎక్స్ ఇన్ సెన్సర్ జూమ్, క్యూవీజీఏ డెప్త్ సెన్సర్ ఉంటాయి.

# రెండేండ్లలో దేశంలో ఎయిర్ ట్యాక్సీలు..

## ఆర్చర్ ఏవియేషన్‌తో ఇండిగో జట్టు



రెండేండ్లలో భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికాలోని ఆర్చర్ ఏవియేషన్, దేశీయ విమానయాన సంస్థ ఇండిగో పేరెంట్ సంస్థ ఇంటర్ గ్లోబ్ కలిసి భారత్‌లో 'ఎయిర్ ట్యాక్సీ' సేవలు ప్రారంభించనున్నాయి. ఇందుకోసం గతేడాది ఈ రెండు సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఇందుకు 200 ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ ఎయిర్ క్రాఫ్టులను పంపిణీ చేయనున్నది. 2026 నాటికి ఈ ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఎయిర్ ట్యాక్సీలో పైలట్ తోపాటు నలుగురు ప్రయాణం చేయొచ్చు. హెలికాప్టర్ లాగే పని చేసినా.. అతి తక్కువ శబ్దంతో ప్రయాణిస్తాయి. ఒక్కో ఎయిర్ క్రాఫ్ట్ సుమారు 100 కోట్ల డాలర్లు ఉంటది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లో ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభించాలని ఇండిగో భావిస్తున్నది. ఇందుకోసం తొలుత అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చే ఏడాదికి సర్టిఫికెట్ పొందితే, అటుపై డీజీసీఏ సర్టిఫికేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆర్చర్ ఏవియేషన్ ఫౌండర్ ఆడం గోల్డ్ స్టెయిన్ చెప్పారు. ఉదాహరణకు ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ నుంచి హర్యానాలోని గుర్‌గ్రామ్‌కు మధ్య దూరం 27 కి.మీ. ఈ రూట్ లో కారులో ప్రయాణం చేయాలంటే 90 నిమిషాలు పడుతుంది.. కారు ప్రయాణం కోసం రూ.1500 ఖర్చవుతుంది. ఎయిర్ ట్యాక్సీలో వెళితే ఏడు నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఎయిర్ ట్యాక్సీలో వెళితే రూ.2,000-3000 ఖర్చవుతుందని ఆర్చర్ ఏవియేషన్ తెలిపింది. ఎయిర్ ట్యాక్సీలో ఉన్న ఆరు బ్యాటరీలు 30 నుంచి 40 నిమిషాల్లో పూర్తిగా చార్జింగ్ చేయొచ్చు.

# వివో నుంచి మిడ్ రేంజ్ పోన్

# వివో వై200ఐ.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై200ఐ ఫోన్‌ను శనివారం చైనాలో ఆవిష్కరించింది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఆర్జిన్ ఓఎస్ 4 వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్ తో వస్తున్నది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.72 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ డిస్ ప్లే ఉంటది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్, 3.5ఎంఎం హెడ్ ఫోన్ పోర్ట్ ఉంటది. అయితే, భారత్ సహా గ్లోబల్ మార్కెట్లలో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. వివో వై200ఐ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.18,800 (1599 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.21,200 (1799 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23,500 (1999 చైనా యువాన్లు) పలుకుతుంది. గ్లాసియర్ వైట్, స్టారీ నైట్, వాస్ట్ సీ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెల 27 నుంచి అమ్మకాలు ప్రారంభం అవుతాయి. వివో వై200ఐ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఆర్జిన్ ఓఎస్ 14 స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. 393 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీం

# ఇక ఏజ్‌తో సంబంధం లేకుండా హెల్త్ ఇన్సూరెన్స్.. ఐఆర్డీఏఐ తాజా నిర్ణయం..!




హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడానికి గల వయో పరిమితి నిబంధనను తొలగిస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన ప్రకారం.. ఇక నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని.. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవచ్చు. అన్ని వయస్సుల వారికి ఇన్సూరెన్స్ సంస్థలు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ జారీ చేయొచ్చు. ఇంతకు ముందు గరిష్టంగా 65 ఏండ్ల వరకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకునేందుకు అనుమతించే వారు. ఐఆర్డీఏఐ తీసుకున్న నిర్ణయంతో మరింత మందికి హెల్త్ కేర్ కల్పించొచ్చు. వివిధ బీమా కంపెనీలు తమ ఇన్సూరెన్స్ పాలసీలను విభజించుకోవచ్చు

# ఆర్య సినిమా అంతా భగవదేచ్ఛ

## అనుకోకుండా అంతా కలసి సక్సె చేశారు



డబ్బులు పెట్టి, రిస్క్ చేశారు. ఆయన లేకపోతే మేము ఎవ్వరం లేము. సుకుమార్‌కు దర్శకుడిగా తొలి చిత్రం కావడంతో ఆయన ఈ సినిమాను తీయగలరా? లేదా అనే సందేహం నాన్నకు వచ్చింది. అప్పుడు వివి వినాయక్ గారు 'ఆ కుర్రాడు (సుకుమార్) తీయగలడు. మీరు ముందుకెళ్లండి' అని భరోసా ఇచ్చారు. చిరంజీవి గారు కూడా కథ విని 'బాగుంది' అని సపోర్ట్ చేశారు. ఆయన చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నాను. 'ఆర్య'తో దిల్‌రాజు పెద్ద నిర్మాతగా ఆవిర్భవించారు. ఇండియాలో నంబర్ వన్ డైరెక్టర్ స్థాయిలో సుకుమార్ ఉన్నారు. మమ్మల్ని ఇంతలా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు రుణపడి ఉంటాను' అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ 'ఆర్య' సినిమాతో ఎంతోమంది జీవితాల్లో అద్భుతం జరిగింది. మరే ఇండస్ట్రీలోనూ ఇలాంటి ఈవెంట్ జరగలేదు. 'ఆర్య' కోసం తొలుత రవితేజ, ప్రభాస్‌ను కలిశాం. చివరకు బన్నీతో కుదిరింది. సుక్కు కథను చెబుతుంటే బన్నీ ఒక్కో సీన్‌ను రాసుకున్నాడు. అరవింద్ గారిని కూడా ఒప్పించాడు. మేకింగ్ విషయంలో సుకుమార్ తో గొడవ పడేవాణ్ణి. ఓసారి మూడు రోజులు ఇద్దరం మాట్లాడుకోలేదు. మేం అందరం పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ అవుతున్నాం అంటే 'ఆర్య' ఇచ్చిన సక్సెస్ కారణం' అని చెప్పారు. సుకుమార్ మాట్లాడుతూ 'దిల్‌రాజు సినిమా చేద్దామని మాట ఇచ్చారు గానీ అవకాశం ఇస్తారనుకోలేదు. బన్నీకి కథ చెప్పాక నన్ను తన కారులో మా ఆఫీసు దగ్గర దింపాడు. అరవింద్ గారికి మళ్లీ మళ్లీ కథ చెప్పలేక వెనక్కి వెళ్లి మళ్లీ లెక్చరర్‌గా చేరుదాం అనుకున్నాను. అరవింద్ గారు చెబితే చిరంజీవి గారికి కథ చెప్పాను. 20 నిమిషాలు టైమ్ ఇచ్చారు. కానీ 3 గంటలు విన్నారు. 'సినిమా హిట్ ముదుకెళ్లండి' అన్నారు. ఒక్క మాంటేజ్ షూట్ కోసం దిల్‌రాజు కాళ్లు పట్టుకున్నాను. సినిమా బాగా రావడానికి కనీసం మూడుసార్లు అలా చేసి ఉంటాను' అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ 'ఆర్య' టీం ఇవ్వాల్టికీ టాప్‌లో ఉంది. ఏదో దైవిక శక్తి ఆ సినిమా విషయంలో అందరినీ ముందుకు నడిపించింది. ఇంత మంచి చిత్రంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది' అన్నారు.

'ఇడియట్' సినిమా చూసి, 'ఇలాంటి సినిమా మనకు పడుద్దా' అనుకున్నాను. 'ఆర్య' కథ వినగానే 'దిసీజ్ మై ఇడియట్' అనే ఫీలింగ్ కలిగింది. రిలీజయ్యాక నాన్న 'టెన్ వీక్స్ సినిమా' అంటే నేనూ, సుకుమార్ ఉడికిపోయాం. 'ఆర్య' సినిమాకు 125 డేస్ షీల్డ్ తీసుకోకపోతే నా పేరు మార్చుకుంటాను' అని ఆ క్షణమే నాన్నతో సవాల్ చేశా. దాన్ని నిజం చేస్తూ చిరంజీవి గారి చేతుల మీదుగా షీల్డ్ అందుకొని నా మాట నిలబెట్టుకున్నాను' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన 'ఆర్య' చిత్రం విడుదలై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా '20 ఏళ్ల ఆర్య' పేరుతో మంగళవారం చిత్రబృందం హైదరాబాద్‌లో రీ యూనియన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ మాట్లాడుతూ 'లైఫ్‌లో నాకు ఫస్ట్ సక్సెస్ అంటే ఆర్యనే. మళ్లీ అలాంటి సక్సెస్ నాకు దక్కలేదు. 'గంగోత్రి' సక్సెస్ అయింది. అయినా నేను చూడడానికి అంత గొప్పగా ఏం లేనని హీరోగా అవకాశాలు రాలేదు. అలా ఒక ఏడాది ఖాళీగా కూర్చున్నాను. 'దిల్' చిత్రం ప్రివ్యూకు వెళితే, అక్కడ నన్ను చూసి సుకుమార్ కథ చెప్పారు. నాకు మైండ్ బ్లోయింగ్ అనిపించింది. కొత్తవాళ్లని నమ్మి దిల్‌రాజు గారు

# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో జై హనుమాన్




తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్‌లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్‌ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్‌లో నటించే నటీనటుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రశాంత్‌వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బ్జడెట్ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్‌ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులోభాగంగానే ఐమ్యాక్స్ 3డీ వెర్షన్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. తాజా ప్రకటనతో సీక్వెల్‌పై మరిన్ని అంచనాలు పెరిగాయి.

# 'డబుల్ ఇస్మార్ట్' ఆలస్యానికి ఎవరు కారణం ?



'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫ్లాపులు ఉన్నా, అతని కమిట్‌మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్‌తో రామ్‌కి బ్లాక్‌బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్‌లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి.

అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి.

# కొడుకుతో కలసి బ్రహ్మానందం కొత్త మూవీ

## బ్రహ్మా ఆనందం టైటిల్ ఖరారు



టాలీవుడ్ స్టార్ కమెడియన్ బ్రహ్మానందం కొత్త సినిమాను ప్రకటించారు. హీరోగా తన పెద్ద కుమారుడు రాజా గౌతమ్ నటిస్తున్నారు. సరికొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమాలో తండ్రీకొడుకులైన బ్రహ్మానందం, రాజా గౌతమ్.. తాతా మనవళ్లుగా నటిస్తుండగా.. ఈ సినిమాకు బ్రహ్మా ఆనందం అనే ఫన్నీ టైటిల్ ను ఫిక్స్ చేశారు. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్క నిర్మిస్తున్న ఈ సినిమాను కొత్త దర్శకుడు ఆర్వీఎస్ అనిల్ తెరెకెక్కిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ వీడియో విడుదల చేశారు మేకర్స్. ఈ వీడియోలో బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్, కమెడియన్ వెన్నెల కిషోర్ కనిపించారు. ముందుగా బ్రహ్మానందం తన కొడుకు గౌతమ్ ను ఉద్దేశిస్తూ.. పుష్కరం అయింది వాడు సినిమా చేసి. నువైనా చెప్పుచ్చుకదారా వాడితో. ప్రతిస్టోరీ వింటాడు. డెప్త్ లేదు, కాన్సెప్ట్ లేదని ఏదేదో చెబుతుంటాడు. అని వెన్నెల కిషోర్ తో అంటాడు. దానికి సమాధానంగా వెన్నెల కిషోర్.. అవన్నీ ఉన్న కథ సెట్ అయిందట .. అంటాడు. దానికి బ్రహ్మానంద అవునా అనగానే.. అక్కడికి గౌతమ్ వచ్చి ఏది చెప్పడానికి ట్రై చేస్తాడు. దానికి బ్రహ్మానందం.. ఏమైంది ఏంటి ప్రాబ్లమ్ చెప్పు అంటాడు.. ఈ సినిమాను నువ్వు తాతగా చేయాలి అంటాడు గౌతమ్. అలా చాలా సరదాగా సాగిన ఈ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది. ప్రస్తుతం ఈ వీడేమో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఏ సినిమా గురించి త్వరలోనే మిగతా వివరాలు తెలియనున్నాయి. త్వరగా షూటింగ్ కంప్లీట్ చేసుకొని ఈ ఇయర్ ఎండింగ్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ సినిమా. మరి సరికొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.

# జాన్వీ పెళ్లి తిరుపతిలోనే అంటూ..నెటిజన్ల పోస్టులు

## మీ ఇష్టమేనా అంటూ రిప్లై ఇస్తూ..ర్యూమర్స్‌కు చెక్



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన వివాహానికి సంబంధించి నెటిజన్ పెట్టిన పోస్ట్‌ను ఖండించారు. దీంతో మరోసారి ఆమె పేరు ట్రెండింగ్‌లోకి వచ్చింది.'జాన్వీ కపూర్ పెళ్లి తిరుపతిలో జరుగనుంది. బంగారు రంగు శారీ కట్టుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు' అని ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై ఇచ్చారు. ఇక ఈ పోస్ట్‌కు అభిమానులు కూడా సరదాగా కామెంట్స్ పెడుతున్నారు. 'మీకు కూడా తెలియకుండా మీ పెళ్లి చేసేస్తున్నారు' అని ఒకరు అనగా.. 'మీరు పెళ్లి చేసుకునే వరకు వీళ్లు ప్రశాంతంగా ఉండేలా లేరు' అంటూ కామెంట్ చేశారు. కొంతకాలంగా జాన్వీ ప్రేమ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు బలం చేకూరింది. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకువచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వీళ్లిద్దరిపై బాలీవుడ్ మీడియాలో పెళ్లి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామాఇది. అక్టోబర్ 10న మొదటి భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు రామ్ చరణ్-బుచ్చిబాబుల కాంబోలో రానున్న సినిమాలోనూ జాన్వీ నటిస్తున్నారు. త్వరలోనే దీని షూటింగ్ మొదలుకానుంది.

# విక్రమార్కుడు సీక్వెల్‌కు రంగం సిద్ధం




ఆయన హిందీలో చేసిన తొలి చిత్రం 'రుస్లాన్'. ఆయుష్‌శర్మ కథానాయకుడు. సుశ్రీ మిశ్రా కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. కరణ్.బి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకొస్తోందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రచయిత విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఈ సినిమా టీజర్‌ని చాలాసార్లు చూశా. చూసిన ప్రతిసారీ కొత్త కోణం కనిపిస్తోంది. సల్మాన్‌ఖాన్‌తో సినిమా జరుగుతున్నప్పుడు సెట్లో ఆయుష్‌ని చూశా. దర్శకత్వ శాఖలో పనిచే?సవారు. అప్పుడే ఓ హీరోలా కనిపించాడు. ఇందులో బాగా నటించాడు. రాధా మోహన్ తపన ఉన్న నిర్మాత. ఈ సినిమాని అద్భుతంగా నిర్మించారు. జగపతిబాబు ఇందులో కనిపించిన విధానం మరింత ప్రత్యేకం' అన్నారు. నిర్మాత కె.కె.రాధామోహన మాట్లాడుతూ 'భావోద్వేగాలు, యాక్షన్, చక్కని సంభాషణలు, అందమైన విజువల్స్ గొప్ప అనుభూతిని పంచేలా చిత్రాన్ని తీశాం. హిందీలో నా రెండో చిత్రం కోసం రచయిత విజయేంద్రప్రసాద్ కథ సిద్ధం చేశారు. అది తెలుగులో 'విక్రమార్కుడు2'గా, హిందీలో 'రౌడీరాథోడ్2'గా తెరకెక్కుతుంది. ఆయన సల్మాన్ ఖాన్ కోసం 'బజరంగి భాయ్‌జాన్2' కథని కూడా సిద్ధం చేసి, సల్మాన్‌ఖాన్‌కి వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారు' అని అన్నారు.

తెలుగులో 'విక్రమార్కుడు 2', హిందీలో 'రౌడీ రాథోడ్ 2' సినిమాల కోసం కథ సిద్ధమైంది. ఆర్టిస్ట్‌ల ఎంపిక పూర్తి కాగానే సినిమాకు సంబంధించి అప్‌డేట్ వస్తుంది' అని అన్నారు నిర్మాత కె.కె.రాధా మోహన్ అన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై వరుసగా సినిమాలు నిర్మిస్తున్న

# ప్రభాస్ కల్కి మూవీ మరో సంచలనం

## మహేశ్ బాబు ఎంట్రీ ఇస్తున్నాడంటూ టాక్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 రోజుకో సంచలన వార్తను తెస్తోంది. ఇండియన్ మైథాలజీ అండ్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్నాడు. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెత్ తో హాలీవుడ్ రేంజ్ లో సినిమాను తెరకెక్కిస్తున్నారు. అందుకే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచేయగా.. తాజాగా మరో భారీ అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటంటే.. కల్కి సినిమా కాస్టింగ్ లిస్టులో మరో సూపర్ స్టార్ చేరాడని అంటున్నారు.. ఆ స్టార్ మరెవరో కాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు. అవును.. కల్కి సినిమాలో మహేష్ బాబు కూడా భాగం కానున్నాడట. సినిమాలో ప్రభాస్ విష్ణు అవతారం ఎంట్రీ సమయంలో వచ్చే సీన్ కి మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నాడట. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com